


సూర్య
www.suryaa.com
నేటి దినపత్రిక
18 వ వసంతంలోకి

మెదక్

సంగారెడ్డి

సిద్దిపేట
శనివారం 26 అక్టోబర్ 2024

# ఆయిల్ పామ్ పంట విస్తరణకు
## ప్రభుత్వం అధిక ప్రాధాన్యత....

- ఆయిల్ ఫామ్ సాగులో మన జిల్లా ప్రాధాన్యత సంతరించుకోవాలి
- వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ సంయుక్తంగా ఆయిల్ పామ్ విస్తరణ పై సమీక్ష సమవేశాన్ని ఏర్పాటు

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్








మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : ఆయిల్ ఫామ్ విస్తరణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత తెలుస్తుందని దానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో పగడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వ్యవసాయ, ఉద్యాన వన, వ్యవసాయ విస్తరణ, లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేటు లిమిటెడ్ విస్తరణ అధికారులు, డ్రిప్ ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధులు జిల్లాలో ఆయిల్ ఫామ్ విస్తరణ పై కలెక్టర్ సమీక్షించారు.

మిగతా 5లో

# 30వ తేదీన రాష్ట్ర బీసీ కమిషన్ బృందం జిల్లా పర్యటన
## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

.మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...రాష్ట్ర బీసీ కమిషన్ బృందం ఈ నెల 30న ఉమ్మడి మెదక్ జిల్లా పర్యటనకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.కమిషన్ చైర్మన్ నిరంజన్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో బుధవారం నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కమిషన్ పర్యటన వివరాలు వెల్లడించారు.ఉమ్మడి మేదక్ జిల్లాకు సంబందించిన అభిప్రాయ సేకరణ 30న సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉంటుందని తెలిపారు.చైర్మన్ నిరంజన్ నేతృత్వములో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్ .
బాల లక్ష్మి. బి సే వెల్ఫేర్ కమిషనర్ తో కూడిన బృందం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటలవరకు ప్రజాభిప్రాయాలు స్వీకరించనుందని పేర్కొన్నారు. మెదక్, సిద్దిపేట్. సంగారెడ్డి జిల్లాలకు చెందిన రాజకీయ పార్టీలు బి సీ సంఘాల ప్రతినిదులు తమ అభిప్రాయాలను కమిషన్ కు తెలుపవచ్చు నన్నారు. రాష్ట్రములో త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపత్యములో కల్పించాలిసిన రిసర్వేషన్లు దామాషా వివరాల పై అభిప్రాయాలను కమిషన్ సేకరించ నున్నట్లుగా వెల్లడించారు.ఆసక్తి గల వారు రాత పూర్వక సమర్పణలు అభ్యర్ధనలను నేరుగా వారికి అందిచవచ్చు అని సూచించారు. వారి అభ్యర్ధనలతో పాటు నిర్దేశిత నమూనాలు 06 సెట్లతో



కూడిన వెరిఫికేషన్ అఫిడవిట్ ను తెలుగులో ఇంగ్లిష్ లో ఇవ్వాల్సి ఉంటుందన్నారు.వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం మెటీరియల్ సాక్ష్యాలను సంబందిత కేసుల వివరాలను పేర్కొంటూ అభ్యర్ధనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించవచ్చు అని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశములో అడిషనల్ కలెక్టర్ జీ వెంకటేశ్వర్లు బీ సీ అభివృద్ధి అధికారి ఎం. నాగరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం



మిగతా 8లో

## సైబర్ నేరాలపై
# అప్రమత్తత అవసరం



మిగతా 5లో

# నేర రహిత సమాజ నిర్మాణంలో
## సీసీ కెమెరాల పాత్ర కీలకం



మిగతా 8లో

సూర్య
www.suryaa.com
శనివారం
26 అక్టోబర్ 2024

# నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ గ్రామ శివారులో గల ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సర్వోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులు నా దగ్గరకు వచ్చి మాకు నారాయణఖేడ్ పట్టణం నుండి కలశాలకి వెళ్ళడానికి బస్సు సౌకర్యం లేక ఇబ్బందిగా ఉంది అని వస్తే వారికి అప్పటికప్పుడు డిపో మేనేజర్ తో మాట్లాడి రిక్వెస్ట్ బస్ స్టాప్ ను మరియు విద్యార్థులు నిల్చోడానికి షెడ్డు నీ కూడా ఏర్పాటు చేయడం జరిగింది మరియు



విద్యార్థులు ఈ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి గ్రంథాలయంలో చాలా మంచి మంచి పుస్తకాలు ఉన్నాయి మీరు జీవితంలో ఎలా ఉండాలో



మీరు ముందు ఎలా ఎదగలో అని చాలా రకాల పుస్తకాలు ఉన్నాయి కావున మీరందరూ టైం ఉన్నప్పుడు గ్రంథాలయానికి వెళ్లి చదువుకోవాలి అలాగే మీ కళాశాలలో ఎక్కువ మంది జాయిన్ అయ్యేవిధంగ చడాలని అన్నారు ఎక్కువ మంది స్ట్రెంత్ ఉంటే మన నారాయణఖేడ్ కి పీజీ కలశాలను కూడా మంజూరు చేయిస్తాం అలాగే విద్యార్థులకు చదువు విషయం ఏలాంటి సమస్య ఉన్న ఒక ఎమ్మెల్యే గా కాకుండా మీ సోదరుడు అని మీ సమస్యలు తప్పకుండా చెప్పాలి అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ వివేకానంద కాన్సిలర్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ రమేష్ నారాయణ వైస్ ప్రిన్సిపాల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు కళాశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

**-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**-పేదలకు ఆర్థిక భరోసాగ సీఎంఆర్ఎఫ్**



బెజ్జంకి,సూర్యన్యూస్: ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,రైతులు అధైర్య పడొద్దని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.మండలంలోని గాగిల్లాపూర్,ముత్తన్నపేట ,బెజ్జంకిక్రాసింగ్,గుగ్గిళ్ళ,తి మ్మాయపల్లి,రేగుల పల్లి,చీలాపూర్,పెర్కబం డ,గుండారం,కల్లేపల్లి గ్రామాల్లో ఐకెపి,సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే రుణమాఫీ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులు,నిర్వాహలకు సూచించారు.రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకుని తీసుకురావాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ తన్నీరు శరత్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో ప్రవీణ్,డైరెక్టర్లు పులి సంతోష్,బండిపెల్లి రాజు, మచ్చ కుమార్,బైరి సంతోష్, నాయకులు చెప్యాల శ్రీనివాస్ గౌడ్,అక్కర వేణి పోచయ్య, అంతగిరి వినయ్,గూడెల్లి శ్రీకాంత్,సీఈవో వాసు,బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీల యాజమాన్యం ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల స్మరణ దినోత్సవం




సంగారెడ్డి లోని రాయల్ కాలేజీ, తేజ కాలేజీ యాజమాన్యం ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు..కార్యక్రమంలో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనుకాకుండా ఉన్నత చదువులు చదివి తమ తల్లిదండ్రులకు గురువులను గౌరవించుకుంటూ సమాజంలో ఆదర్శంగా ఉండాలని అన్నారు, నేటి సమాజంలో పోలీసుల పాత్రను వారి సేవలను గుర్తుంచుకోవాలని అన్నారు..పోలీసు అమరవీరుల సంస్మరణ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

వారోత్సవాలలో భాగంగా యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూనవేణు నిర్వహణలో రాయల్ కాలేజీ డైరెక్టర్ కృపానిధి తేజ కాలేజి ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాయల్ తేజ కళాశాలల ఉపాధ్యాయ బృందం సిబ్బంది ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,డీఆర్డీవో జయదేవ్ ఆర్య తో కలిసి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని,తేమ శాతం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు, నిర్వాహకులకు సూచించారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవోప్రవీణ్,ఏపీఎం నర్సయ్య,సీసీ సారయ్య, ఏఈవో లు,సీఏ లు,రైతులు పాల్గొన్నారు.

## బాధితుడికి అండగా నిలిచిన ఎమ్మెల్యే గూడెం మైహిపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:కాలుష్య జలాలు తాగి రైతుకు సంబంధించిన మూగజీవాలు మృతి చెందిన సంఘటనలో బాధితుడికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అండగా నిలిచారు. పరిశ్రమల యాజమాన్యాలతో చర్చించి నష్టపరిహారం అందించారు.వివరాల్లోకి వెళ్తే..జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామ పరిధిలోని కిష్టాయపల్లి గ్రామానికి చెందిన బాశెట్టి సాయికుమార్ అనే రైతుకు సంబంధించిన 18 మూగజీవాలు ఇటీవల గ్రామ పరిధిలోని కుంటలో కాలుష్య జలాలు తాగి మృతి చెందాయి.ఈ అంశంపై స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్థానిక పరిశ్రమల యాజమాన్యాలతో చర్చించి, బాధితుడికి నష్టపరిహారం అందించాలని ఆదేశించారు.ఇందుకు అనుగుణంగా స్థానిక మోడరన్ ఫ్యాక్టరీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 16 లక్షల రూపాయల నష్టపరిహారం అందించేందుకు అంగీకరించారు. శుక్రవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో రైతు సాయికుమార్ కి పదహారు లక్షల రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... కాలుష్యకారక పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని పిసిబి ఉన్నత అధికారులకు ఇటీవల సూచించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మాజీ సర్పంచ్ ప్రకాష్ చారి, పరిశ్రమల సమాఖ్య ప్రతినిధి మూర్తి, స్థానికులు పాల్గొన్నారు.


## పెద్ద శంకరంపేటలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా బంద్ భారీ ర్యాలీ



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : హిందూ ఆరాధ్య దేవి దేవతల విగ్రహాలను ధ్వంసం చేయడానికి నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలో హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన బంధు కార్యక్రమం నిర్వహించారు.. పెద్ద శంకరంపేటలోని వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేసి నిరసన కార్యక్రమంలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు.. పేటలోని రామాలయం నుండి హిందూ సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పట్టణ పురవీధుల గుండా జైశ్రీరామ్ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవి దేవతల విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై ప్రభుత్వం చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. హిందూ సంఘాల ఐక్యవేదిక బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిజైర్ సొసైటీలో మాజీ వార్డు సభ్యుడు

**వి.మల్లారెడ్డి వర్ధంతి దినోత్సవం**




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని డిజైర్ సొసైటీలో మాజీ వార్డు సభ్యుడు మల్లారెడ్డి 22వ వర్ధంతి ని మల్లారెడ్డి తనయుడు వి.యాదిరెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ నగర్ కొత్త బస్టాండ్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీ నగర్ కాలనీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సొసైటీ విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మై చారిటీ సభ్యులు నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి రెండు లక్షల ప్రొసిడింగ్ అందజేత

కొండపాక మేజర్ న్యూస్.... మండల పరిధిలోని దుద్దెడ గ్రామం సేలంపు చెందిన మల్లం శ్రీనివాస్ కుటుంబానికి శుక్రవారం హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో బి ఆర్ ఎస్ లీగల్ సెల్ ఇంచార్జ్ భరత్ కుమార్ మాజీ మంత్రి చంద్రశేఖర్ రెడ్డి మాజీ వికలాంగుల సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి చేతుల మీదుగా మృతుని భార్య రేణుకకు రెండు లక్షల రూపాయల ప్రొసీడింగ్ అందజేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుద్దెడ గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్త మల్లం శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతని భార్యకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తమ కార్యకర్తలను తన కుటుంబం లాగా భావించి వారిని రెప్పలా కాపాడుకుంటామని చెప్పిన మాట ప్రకారం ఎవరికి ఎలాంటి ఇబ్బందులు వచ్చిన పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు మృతి చెందిన కుటుంబానికి పార్టీ అండగా ఉండి రెండు లక్షల రూపాయలు ప్రొసీడింగ్ కాపీని అందజేసినట్టు తెలిపారు కార్యకర్తలు ఆదుకోవడంలో దేశంలో ఏ పార్టీ కూడా చేయని విధంగా ప్రతి ఒక్కరికి అండగా ఉండాలని ఉద్దేశంతో కార్యకర్తల సంక్షేమం కోసమే రెండు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఏర్పాటు చేశారని తెలిపారు 10 సంవత్సరాల



పరిపాలనలో సబ్ బండ వర్ణాల సంక్షేమం కోసం పనిచేసే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దేశంలోనే ముందు వరసలు ఉంచాడని ఆయన పేర్కొన్నారు యావత్ తెలంగాణ సమాజమంతా మళ్లీ కెసిఆర్ కి కావాలని కోరుకుంటారని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిలుముల శ్రీరాములు చిక్కుడు బాను రాకేష్ గౌడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# వార్డుల అభివృద్ధికి కృషి

## మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు బొల్లారం మున్సిపల్ చైర్పర్సన్ రోజా బాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 10వ వార్డు బీరప్ప బస్తి, 9వ వార్డ్ కె బి ఆర్ కాలనీ,18వ వార్డ్ లలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. వార్డులో 50 లక్షల మున్సిపాలిటీ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం చైర్ పర్సన్



రోజా బాల్ రెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ సాధారణ నిధులతో వార్డుల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. మౌలిక వసతుల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు చైర్పర్సన్ రోజా బాల్ రెడ్డి ని, స్థానిక కౌన్సిలర్ ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, కౌన్సిలర్ కె.నరసింహా రాజు, కౌన్సిలర్ వి.వేణు పాల్ రెడ్డి, కౌన్సిలర్ బీరప్ప యాదవ్, ఏ ఈ కిష్టయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ , రవితేజ, శ్రీధర్, మధు-సూదన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, భాస్కర్, గోపాల్, రమణయ్య, శ్రీనివాస్ రెడ్డి, విజయ్ రెడ్డి, సాయి రెడ్డి, కాంతారావు, బుచ్చిరెడ్డి,బాసిరెడ్డి, నరేందర్ రెడ్డి, మొగులయ్య, సంతోష్, ఢిల్లేశ్వర్ రావు, మహిళలు దుర్గా, లక్ష్మీ, రాజేశ్వరి, తేజవతి, అమృత, ఆయా కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మర్కుక్ లో పర్యటించిన జిల్లా పాలనాధికారి మను చౌదరి



మర్కుక్ జర్ న్యూస్: ప్రభుత్వ సమీకృత కార్యాలయ భవన నిర్మాణ పనులు, మర్కుక్ పోలీస్ స్టేషన్ ముందు ఉన్న పోలీస్ గృహ సముదాయాలు సోషల్ వెల్ఫేర్ ఎస్సీ గురుకుల పాఠశాల కళాశాల నిర్వహణకు అనువుగా ఉన్నాయని సంబంధిత అధికారులు వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. శుక్రవారం జిల్లా పాలనాధికారి మను చౌదరి జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆయా శాఖల ఉన్నత అధికారులతో కలిసి మర్కుక్ పోలీస్ స్టేషన్, పోలీస్ బ్యారెక్స్, సమీకృత కార్యాలయ భవనాల నిర్మాణ పనులు, కస్తూరిబా గాంధీ పాఠశాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఆవరణ, రిసెప్షన్, రైటర్ రూమ్, స్టాఫ్ రూమ్, లాకప్, ఎస్ఐ రూమ్, లౌంజ్ రూమ్, జిమ్ రూమ్, స్టాఫ్ రెస్ట్ రూమ్, తదితర ప్రదేశాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ముందున్న పోలీస్ గృహ సముదాయ భవనాలను, సమీకృత కార్యాలయాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు పచ్చదనం పరిశుభ్రతతో ఆహ్లాదకరంగా ఉన్నాయని,పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరలో అప్పగించాలని సూచించారు.కొంతకాలంగా ఈ పోలీస్ గృహ సముదాయాలు వాడకం లేని కారణంగా దీనిని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళశాలగా మార్చేందుకు కావాల్సిన మార్పుల గుర్చి సోషల్ వెల్ఫేర్, పోలీస్, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించామన్నారు.పోలీస్ డిపార్ట్మెంట్ కి సంభందించిన గృహ సముదాయం లో ఉమెన్ బారెక్స్, మెన్ బారెక్స్, స్టాఫ్ క్వార్టర్స్ గదులతో పాటు అదనంగా కావలసిన ఇతరత్రా పనులు చేసి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్ కు అందించడానికి వారి యొక్క రిక్వైర్మెంట్ ఎం కావాలో తెలుసుకోవడానికి జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పరిశీలించామని అన్నారు. కొండపాక మండలంలోని అద్దె భవనం లో ప్రస్తుతం కొనసాగుతున్న రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్ పర్మనెంట్ గా దాదాపు 600 మంది విద్యార్థులతో నడపడానికి కావాల్సిన వసతులు అందించి త్వరలోనే ఇక్కడికి షిఫ్ట్ అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ వెల్ఫేర్ వాళ్లు కోరిన విధంగా టాయిలెట్లు, సంపు నిర్మాణం, మిగిలిన రిక్వైర్మెంట్ ఏమైనా ఉన్నా ఇంజనీర్ డిపార్ట్మెంట్ వారికి త్వరగా ఎస్టిమేట్ వెసి వర్క్ కంప్లీట్ చేయవలసిందిగా తెలియజేశామని, సమీకృత కార్యాలయాల కాంప్లెక్స్, పోలీస్ స్టేషన్, గెస్ట్ హౌస్ లను వాటికి కావాల్సిన బెస్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చతో కుడిన డెవలప్మెంట్ ను అందించేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. అనంతరం పాములపర్తి లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వివరాలను తహసీల్దార్ ఆరిపా ను అడిగి సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, గజ్వేల్ అర్డిఓ బన్సీలాల్, సోషల్ వెల్ఫేర్ జోనల్ అధికారి ప్రత్యూష, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపల్ సవిత, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, మర్కుక్ ఎస్ఐ దామోదర్, మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్ మహమ్మారి కాదు క్యాన్సర్‌ను జయించవచ్చు

### *కళాశాలకు వాటర్ ఫ్రీజర్ అందజేసిన డాక్టర్ శైలజ*



గజ్వల్ మేజర్ న్యూస్ :-ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో జంతు శాస్త్ర విభాగం సమక్షంలో క్యాన్సర్ అవేర్నెస్ ప్రోగ్రాం జరిగింది. ఈ ప్రోగ్రాంకు కళాశాల ప్రిన్సిపల్ కమలా క్రిస్టియాన అధ్యక్షతవహించారు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఐ ఎం ఏ ప్రెసిడెంట్ డాక్టర్ నాగ మున్నయ్య ముఖ్యఅతిథిగా కళాశాల సీపీడీసీ మెంబర్ డాక్టర్ శైలజ గారు విచ్చేసినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ నాగ మున్నయ్య గారు మాట్లాడుతూ క్యాన్సర్ అంటే ఒకప్పుడు భయం ఉండేది ఇప్పుడు అది మహమ్మారి కాదు దాని పూర్తిగా జయించవచ్చు ప్రతి వ్యక్తిలో క్యాన్సర్ కణాలు ఉంటాయి దాని ముందు జాగ్రత్తతో పరీక్షలు చేయించుకొని జాగ్రత్త పడినప్పుడే దాని జయించగలరు అన్నారు. ఈ సందర్భంలో డాక్టర్ శైలజ గారు కళాశాలకు 50వేల విలువగల వాటర్ ఫ్రీజర్ ను కళాశాలకు బౌకరించారు డాక్టర్ శైలజ మేడం గారిని కళాశాల అధ్యాపక బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీలత ఐ క్యు ఏసి కో ఆర్డినేటర్ మహేంద్రవాడ లక్ష్మి అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి జయరాజు, ఆంగ్లో ఉపాధ్యాయురాలు శోభారాణి, శ్రీధర్, రమేష్, శ్యామ్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పరమేశ్వర చారి, మల్లేశం గౌడ్, దొంతుల సత్యనారాయణ,సునీత రెడ్డి విజయ భాస్కర్ మొదలగు విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలోనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : ప్రభుత్వ భూమిలోనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ దూల్మిట్ట మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన పలు రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ లింగాపూర్ గ్రామంలో ఉజ్వల గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కొంతకాలంగా ప్రైవేటు వ్యక్తుల భూములను లీజుకు తీసుకొని నిర్వహిస్తుండడంతో ఈ సంవత్సరం గ్రామంలోని వీర రాఘవులకుంట సమీపంలో ఉన్న శిఖం భూమిలో కొనుగోలు కేంద్రాన్ని నడపాలని గ్రామైక్య సంఘం లోని 30 మహిళా సంఘాలతో పాటు గ్రామపంచాయతీ తీర్మానించినట్లు తెలిపారు. చెరువు శిఖంలో ఉన్న భూమిని చదును చేసేందుకు గతంలో కొనుగోలు కేంద్ర నిర్వహించడం ద్వారా గ్రామైక్య సంఘానికి వచ్చిన కమిషన్ డబ్బులను ఖర్చు చేయడానికి తీర్మానించినట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా రైతులమంతా కలిసి శిఖం భూమిని చదును చేయడం జరిగిందన్నారు. తీరా చదును చేయడానికి ఖర్చు అయిన డబ్బులను మహిళా సంఘాలు ఇవ్వడానికి ఒప్పుకున్నప్పటికీ ఐకెపి మండల అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు విమర్శించారు. దీనిపై జిల్లా కలెక్టర్ పీడీలను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ డబ్బులు ఇవ్వకపోవడం కాకుండా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకుండా అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోవడం వల్ల ఐకెపి అధికారుల మొండివైఖరితో రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవడానికి దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి అధికారులు వెంటనే స్పందించి రైతులు సూచించిన ప్రభుత్వ భూమిలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని లేని పక్షంలో గ్రామంలో మహిళా సంఘాలను శాశ్వతంగా రద్దు చేసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ముక్క కనకయ్య, రైతులు సిరిగుళ్ల భాస్కర్, జెల్ల శ్రీనివాస్, నాగిడి శ్రీరామ్ రెడ్డి, పబ్బుల రాజయ్య, మీసా రామకృష్ణయ్య, శవల్ల నరసయ్య, పబ్బుల వెంకటయ్య, కోరండ్ల వెంకటయ్య, దువ్వల రాజు,బైకని యాదయ్య, శవల్ల శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జిటి కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి

**- కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటలు నీటి మూటలే - రూ.170 కోట్ల అభివృద్ధి నిధులను వెంటనే విడుదల చేయించాలి**
**- గజ్వేల్ నియోజకవర్గం బాధ్యులు వంటేరు ప్రతాప్ రెడ్డి**



గజ్వేల్ మేజర్ న్యూస్: వర్గల్ ఇండస్ట్రియల్ మీద వేసిన ఎన్జీటీని కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిని, ఉపాధి ఉద్యోగ అవకాశాలను అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు పక్షం రోజుల్లో వర్గల్ ఇండస్ట్రియల్ వేసిన ఎన్జీటి కేసులను వెంటనే ఉపసంహరించుకోకపోతే వర్గల్ ఇండస్ట్రియల్ పార్క్ వద్ద ఎత్తున నిరాహార దీక్ష చేపడతామని వంటేరు ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు. వర్గల్ మండలంలో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం కోసం, ఆర్ అండ్ ఆర్ కాలనీ మల్లన్నసాగర్ ,కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామాల ప్రజల కోసం యువత కోసం ఉపాధి, ఉద్యోగాలను కల్పించడానికి గతంలోని కేసీఆర్ ప్రభుత్వం వర్గల్ ,ములుగు మండలాలలో 2000 ఎకరాల భూ సేకరణ చేశారని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు .కానీ కొంతమంది గజ్వేల్ నియోజకవర్గం లో ఉండే కాంగ్రెస్ నాయకులు అట్టి ఇండస్ట్రియల్ పార్క్ ను అడ్డుకొని ఎన్జీటీలో ఇండస్ట్రియల్ రాకుండా కేసులను వేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా వర్గల్ ఇండస్ట్రియల్ పార్క్ వద్ద ఎక్కడైతే గతంలోని కెసిఆర్ ప్రభుత్వం భూసేకరణ చేసిందో అక్కడ ,కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు ఇప్పటి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, షబ్బీర్ అలీ, కోదండరామిరెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు టెంట్లు వేసుకొని కూర్చుని ఎకరానికి 50 లక్షలు ఇవ్వాలని వారు గతంలోని కేసీఆర్ ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగిందని వంటేరు ప్రతాప్ రెడ్డి గుర్తు చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎకరానికి 50 లక్షలు ఇప్పిస్తాం, లేదంటే మీ భూములు మీకు ఇప్పిస్తామని రైతులకు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చెప్పడం జరిగిందని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్జీటీని అడ్డం పెట్టుకొని ప్రస్తుతం గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు వచ్చే ఇండస్ట్రీస్ మీద పడి ఇండస్ట్రియల్ వారిని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని వంటేరు ప్రతాప్ రెడ్డి ఆరోపించారు. ఇండస్ట్రీస్ రాకుండా ప్రతిపక్షంలో అడ్డుకున్నది కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీయే, , ఇప్పుడు అధికారం వచ్చాక ఇండస్ట్రియల్ వారి దగ్గర నుండి బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు దండుకోవడానికి చూస్తున్నది కూడా కాంగ్రెస్ పార్టీయే , గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడే అని వంటేరు ప్రతాపరెడ్డి మండిపడ్డారు. మొత్తంగా చూస్తే మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ ప్రజలకు యువతకు మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రాకుండా, కల్పించకుండా అడ్డుకుంటున్నది కూడా కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ నాయకుడు అని వంటేరు ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు టెంట్ల కింద కూర్చున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రస్తుత మంత్రులు నాయకులు వర్గల్ ఇండస్ట్రీల కోసం భూములు ఇచ్చిన రైతులకు ఎకరానికి 50 లక్షలు ఇవ్వరు, లేదంటే రైతుల భూములను రైతులకు రిజిస్ట్రేషన్ చేస్తామని ప్రతిపక్షంలో చెప్పిన కాంగ్రెస్ నాయకులు రైతులకు భూములను రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వరు, అది కాకుండా వచ్చిన ఇండస్ట్రీస్ ని అడ్డుకొని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులను దండుకొనే ప్రయత్నం చేస్తున్నారని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. ఆరోజు చెప్పిన మాటలను ప్రస్తుత కాంగ్రెస్ మంత్రులు మరిచారని వంటేరు ప్రతాపరెడ్డి మండిపడ్డారు. ఆరోజు టెంట్ల కింద కూర్చున్న అప్పటి కాంగ్రెస్ నాయకులు ఇప్పటి మంత్రులు ఆరోజు మాట్లాడిన మాటలు చిత్తశుద్ధితో ఇప్పుడు అమలు చేయాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. ఎన్జిటిలో వేసిన కేసులను వెంటనే ఉపసంహ రించుకోవాలని ఎన్జిటిని వెంటనే ఉపసంహరించుకోవాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు . అంతేకాకుండా గజ్వేల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెటిల్మెంట్లకు తెర లేపిండని వంటేరు ప్రతాపరెడ్డి ఆరోపించారు. వర్గల్ కు వస్తున్న ఇండస్ట్రీస్ పార్క్ వద్ద నుండి బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు దండుకునే ప్రయత్నం గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు చేస్తున్నాడని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాటలు నీటి మూటలే అని వంటేరు ప్రతాపరెడ్డి ఎద్దేవా చేశారు. గజ్వేల్ లో గత ప్రభుత్వం మంజూరు చేసిన రూ.170 కోట్లను వెంటనే విడుదల చేయించాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు.

# దళితుల సంక్షేమం, విద్యార్థుల అభ్యున్నతి పట్టని మాజీ సీఎం కెసిఆర్

**- సమస్యల వలయంలో గజ్వేల్ పాలిటెక్నిక్ కళాశాల - 30 రోజుల్లో పాలిటెక్నిక్ కళాశాల రూపు రేఖలు మార్చుతాం - గజ్వేల్ అభివృద్ధి పేరుతో జరిగిన విధ్వంసం రాష్ట్ర ప్రజలకు వివరిస్తాం : రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, - సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి ఆగ్రహం**



గజ్వేల్ మేజర్ న్యూస్ :-దళితులు, దళిత విద్యార్థుల సంక్షేమం పట్టని కేసీఆర్ పదేళ్లు ఫాంహౌజ్ కే పరిమితం కాగా, అభివృద్ధి పేరిట గజ్వేల్ లో విధ్వంసం సృష్టించినట్లు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ శివారులోని జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలను డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డితో కలిసి తనిఖీ చేయడంతో పాటు ఇక్కడ నెలకొన్న సమస్యలు, విద్యార్థుల ఇబ్బందులను చూసి కంటతడి పెట్టారు. ఎన్నో ఆశలతో దళిత విద్యార్థులు ఇక్కడి అద్భుత కోర్సులు అభ్యసించేందుకు కళాశాలలో చేరగా, స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ నిర్లక్ష్యంతో ఇక్కడ పరిస్థితి దారుణంగా, అధ్వాన్నంగా తయారై విష సర్పాల మధ్య చిమ్మని చీకట్లో మగ్గుతుండడం దురదృష్టకరమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం మినహా ఏ పేద కుటుంబం ఆర్థికంగా బలపడలేదని, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని కేసిఆర్ కు అప్పగిస్తే రూ 6 లక్షల కోట్ల అప్పులతో, ప్రజలు ఆయన అరాచకాలు భరించలేక తిరిగి కాంగ్రెస్ కు పట్టం కట్టినట్లు తెలిపారు. పంజాగుట్ట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తే డంపింగ్ యార్డ్ లో వేసిన కెసిఆర్, దళిత సంఘాలను రెచ్చగొట్టి లిబర్టీ చౌరస్తాలో అంబేద్కర్ చుట్టూ ఉన్న గోడను కూలగొట్టించినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే దళిత వ్యతిరేకిగా కేసీఆర్ అంబేద్కర్ విగ్రహ సుందరీకరణను జీర్ణించుకోలేకపోయినట్లు చెప్పారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలు సృష్టించడమే లక్ష్యంగా కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు కుట్రలు పన్నుతుండగా, ప్రజలు వారి కుట్రపూరిత చర్యలు ఎండగట్టాలని పిలుపు నిచ్చారు. గజ్వేల్ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థిగా తాను అభివృద్ధికి కట్టుబడి ఉండగా, 30 రోజుల్లోనే రూపురేఖలు మార్చి ఇక్కడి దళిత విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్య, నైపుణ్య శిక్షణా తరగతులు, మెరుగైన వసతులు, పోషక విలువలతో కూడిన భోజనం, క్రీడల అభివృద్ధి, తాగునీటి వసతులు కల్పించనున్నట్లు చెప్పారు. మూడేళ్లుగా ఇక్కడి విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవ్వలేని దుస్థితిలో కేసీఆర్ ఉండగా, త్వరలోనే బకాయిలు మంజూరి చేయించనున్నట్లు హామీ ఇచ్చారు. దళిత విద్యార్థులను పరాయి పిల్లలుగా చూడడం భావ్యం కాదని, గజ్వేల్ దుస్థితిని రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి కెసిఆర్ కు



కనువిప్పు కలిగేలా వివరించనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ సిడిఎఫ్ నిధులతో దళితులు, దళిత విద్యార్థుల అభ్యున్నతికి కృషిచేసి పాప ప్రాయశ్చిత్తం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ ఎంపీపీ మోహన్, నాయకులు సుఖేందర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, పల్లెర్ల రవీందర్ గుప్త, జహీర్, సమీర్, డాక్టర్ వహీద్, గాడిపల్లి శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జగ్గయ్య గారి శేఖర్, శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి కి గ్రామస్తుల సన్మానం



మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్ : దూళ్మిట్ట మండలంలోని కొండాపూర్ గ్రామ ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిని శుక్రవారం గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో బతుకమ్మ దసరా సంబరాలకు కావాల్సిన కనీస సౌకర్యాలు రోడ్లు, వీధిలైట్లు, వాటర్ కు సంబంధించిన వసతులు పూర్తిస్థాయిలో కల్పించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటుచేసి పండుగ సజావుగా జరగడానికి కృషి చేసిన పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిని సన్మానించుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా గ్రామంలోని శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవాలయం ముందు గేట్ వాల్ ఏర్పాటు చేసి 24 గంటలు గుడి వద్ద వచ్చే భక్తులకు నీటి సౌకర్యం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పనులకు సహకరిస్తున్న గ్రామస్తులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకుడు తదితరులు పాల్గొన్నారు.

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**
**నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి..**



పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని శివాయపల్లి. విరోజిపల్లి.. బూరుగుపల్లి జమ్మికుంట గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రైతులు విక్రయించాలని సూచించారు.. పెద్ద శంకరంపేట లోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని పరిశీలించి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గ్రేసీ బాయ్ ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా.. ఆర్ ఐ శరణప్ప. ఐకెపి ఎపిఎం గోపాల్.. కాంగ్రెస్ పార్టీ నాయకులు నారా గౌడ్ దాచ సంగమేశ్వర్ . ఆర్ ఎన్ సంతోష్ కుమార్.. కుంట్ల రాములు.. పెరుమాండ్ల గౌడ్.. మహిళ సమాఖ్య బాధ్యులు తదితరులు పాల్గొన్నారు..

# వింధ్య ఆర్గానిక్స్ పరిశ్రమ కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామిక వాడాలోని వింధ్య ఆర్గానిక్ పరిశ్రమ కార్మికులకు వేతన ఒప్పందం కుదిరింది.పరిశ్రమ యాజమాన్యంతో చర్చించిన అనంతరం 10,100/- రూపాయల వేతన ఒప్పందాన్ని అమలు పరుస్తూ రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ఈ మేరకు శుక్రవారం కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ సమక్షంలో ఒప్పంద పత్రాలను కార్మికులకు అందజేశారు.ఈ సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. కార్మికుల తరఫున సహకరించిన అధికారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్మికుల శ్రేయస్సు కొరకు అహర్నిశలు కృషి చేస్తానని వరప్రసాద్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ భాస్కర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, సతీష్, శంకర్, కృష్ణమోహన్, మల్లిఖార్జున, మహేష్, మండల్ తదితరులు పాల్గొన్నారు..

# ఆయిల్ పామ్ పంట విస్తరణ ను ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ . ఆయిల్ పామ్ పంట విస్తరణ ను ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తుంది, అదేవిధంగా దేశానికి అవసరమైన నూనె ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నాం కావున నూనె ఉత్పత్తి లో స్వయం సమృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని అన్నారు. వరి తో పోల్చుకుంటే రెంట్టింపు ఆదాయం పొందవచ్చు, రైతులను కొత్త పంటల సాగు వైపు మళ్ళే విధంగా రైతులను అవగాహన పరచాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని చెప్పారు. %ూజుూ% తమ వంతు బాధ్యతగా ప్రాధాన్యత అంశగా తీసుకొని రైతులను గుర్తించాలని వివరించారు. ఆయిల్ పామ్ విస్తరణ కూడా ప్రతి %ూజుూ% య్నొక్క బాధ్యత కాబట్టి రైతులను ఆయిల్ పంట సాగు వైపు ప్రోత్సహించాలని ఒక ఎకరా వరి వేసే నీళ్ళతో 5 ఎకరాల ఆయిల్ పంట పండించవచ్చని, పైగా ఆయిల్ పామ్ పంట దేశంలో ఎ పంటకి లేని విధంగా చట్టం ద్వారా, ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా సంబధిత కంపెనీ కొనుగోలు చేస్తారని, కోతుల బెడద లేని పంట కాబట్టి రైతులందరూ ముందుకు వచ్చి ఆయిల్ పంట సాగు చేపట్టాలని సూచించారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై రాయితితో పాటు నాలుగు



సంవత్సరములు తోట నిర్వహణ మరియు అంతర పంటల సాగు కొరకు రాయితీ మొత్తంగా 26, 450 సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి, ప్రతాప్ సింగ్ జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారుల ఎంపికలో పారదర్శకత పాటించేలా చూడండి

## ఎమ్మెల్యే ను కోరిన మైత్రి క్రికెట్ క్లబ్ సభ్యులు



పటాన్ చెరు మేజర్ న్యూస్....ఉమ్మడి మెదక్ జిల్లా నుండి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసే క్రికెట్ క్రీడాకారుల జట్టులో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, పారదర్శకతతో ఎంపిక జరిగేలా చూడాలని డివిజన్ పరిధిలోని మైత్రి క్రికెట్ క్లబ్ సభ్యులు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంతరావు, సభ్యులు పలు అంశాలను ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా క్రికెట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రాజేందర్రెడ్డి గత 25 సంవత్సరాలుగా ఏకచత్రాధిపత్యం వహిస్తూ.. తనకు నచ్చిన వారిని జట్టుకు ఎంపిక చేస్తున్నారని తెలిపారు. జిల్లా జట్టు ఎంపిక చేసే సమయంలో ఆయా నియోజకవర్గ పరిధిలోని క్రికెట్ క్లబ్ లను సంప్రదించడం లేదని తెలిపారు. క్రీడాకారులకు సైతం సమాచారం అందించకుండా జట్టు ఎంపిక నిర్వహిస్తూ నిజమైన క్రీడాకారులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ద్వారా జిల్లా అసోసియేషన్కు మంజూరయ్యే నిధుల ఖర్చులో సైతం అవకతవకలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. పటాన్చెరు నియోజకవర్గం నుండి ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ జట్టుకు ప్రతిభ కలిగిన క్రీడాకారులను సైతం ఎంపిక చేయడం లేదని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు తో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

## సోషల్ మీడియాను అవసరమేరకే వినియోగించాలి : ఏఎస్ఐ శంకర్ రావు

బెజ్జంకి,సూర్యన్యూస్: సోషల్ మీడియాను అవసరం మేరకే వినియోగించాలని అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ శంకర్ రావు అన్నారు. గురువారం రాత్రి మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాల నివారణ,మూఢనమ్మకాలు,రక్షణ చట్టాలు,పిల్లల ప్రవర్తన సరళి పై తల్లిదండ్రుల బాధ్యత,మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై సిద్దిపేట పోలీస్ కళాబృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ శంకర్ రావు మాట్లాడుతూ సోషల్ మీడియా,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉ ండాలనిమన తప్పిదం వల్లే సైబర్ నేరాలు జరుగుతున్నాయని, గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయొద్దని,గూగుల్ పే,ఫోన్ పే ద్వారా డబ్బులు పంపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మత్తు పదార్థాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎవరు వినియోగించకుండా చూడాలని ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే1930



డయల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు,పోలీస్ కళాబృందం సభ్యులు బాలు,రాజు,తిరుమల తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం సభ్యులు భాస్కర్, శంకర్,బాబు,మనోహర్ సింగ్, సౌమ్య,స్నేహ తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మున్సిపాలిటీ చాలా అద్భుతంగా ఉందని

## ట్రైని సివిల్ సర్వీసెస్ అధికారులు కితాబ్బించారు

తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంతూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ , వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది కి పరిచయ పరచుకొవడం మరియు 5 టీములుగా ఏర్పడి. 1.టీం సానిటేషన్ స్వచ్ఛభారత్ ఆక్టివిటీస్ డోర్ టు డోర్ కలెక్షన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఆక్టివిటీస్ ఓడిఎఫ్ మరియు జిఎఫ్సి కు సంబంధించిన వివరాల పై ఆరా తీయడం జరిగింది,2వ కార్యాలయ ఇన్వర్డ్ మరియు అవుట్ వర్డ్ యాక్టివిటీస్ మరియు బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు మరియు మెప్మా యాక్టివిటీస్ వివరాలను తెలుసుకోవడం జరిగింది.3వ టీం పాఠశాలలను సందర్శించి విద్య నాణ్యత గురించి తెలుసుకోవడం జరిగింది.4వ టీం స్లం అనాలసిస్ ,వివిధ వార్డులలో పర్యటిస్తూ ప్రజల జీవనశైలిని గురించి వివరాలు తెలుసుకోవడం జరిగింది. ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీయడం జరిగింది. 5వ టీం ప్రభుత్వ హాస్పిటల్ ను సందర్శించి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను నాణ్యత ల గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ సివిల్ సర్వీస్ అధికారులు, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి




సూపరిండెంట్ అమర్ సింగ్, వైద్య బృందం, పాఠశాలలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే రెడ్డి సంఘాల సమస్యలకు పరిష్కారం

**-రెడ్డి సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి**

**-సిద్దిపేట జిల్లా రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షుడిగా బాపురెడ్డి నియామకం**



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: రెడ్డిలకు ఎదురవుతున్న సమస్యలు ఐక్యతతోనే ఉండి పరిష్కారించుకోవాలని రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఇర్కోడు శివారులోని లావణ్య గార్డెన్ లో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా దొంగల బాపురెడ్డి ఏకగ్రీవం గా ఎన్నుకొన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా కడారి మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా తోకల శ్రీనివాస్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నక్కల బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఆరుట్ల బాపిరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా కొండి రాజురెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పన్యాల మనోహర్ రెడ్డి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్గా కేతిరెడ్డి దేవేందర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. కార్యవర్గానికి రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్ రెడ్డి నియమక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంది తిరుపతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్మాని లింగారెడ్డి, పన్యాల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ ఎవరి సొత్తు కాదు

**భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భవిత కళాశాలో విద్యార్థులకు టాలెంట్ పరీక్షను నిర్వహించడం జరిగింది. ఈ పరీక్ష లో ఒకరిపై ఒకరు పోటిగా ఎక్కువ మార్కులు తెచ్చుకోవడం చాలా సంతోషకరమని భవిత కాళాశాల కరస్పాండెంట్ బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు ఒక్కరిపై ఒక్కరు పోటీగా మార్కులు తెచ్చుకోవడం ద్వారా భవిత కళాశాలకు మరింతగా పేరు ప్రతిష్టలు తేవడం చాలా సంతోషకరమన్నారు. ఒక్క పరీక్షలో ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థి మరొక పరీక్ష లో ఫస్ట్ ర్యాంకు వచ్చిన విద్యార్థి లాస్ట్ ర్యాంకు కూడా రావచ్చు కాబట్టే టాలెంట్ ఎవరి సొత్తు కాదని తెలిపారు. తెలివితేటలను ఎవరు కూడా ఒకరి ద్వారా మరొకరు దొంగలించలేరని, చదువులో రాణిస్తే జీవితం బంగారు భవిష్యత్తుగా పయనిస్తుందన్నారు. ఇంటర్మీడియట్ అనేది విద్యార్థి జీవితానికి మలుపు వంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు, కళాశాల లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా రెడ్డి సంఘం ఉపాధ్యక్షునిగా లింగాల సదానంద రెడ్డి



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : జిల్లా రెడ్డి సంఘం ఉపాధ్యక్షునిగా లింగాల సదానంద రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రానికి చెందిన సదానంద రెడ్డి జిల్లా ఉ పాధ్యక్షునిగా ఎన్నిక కావడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షులు మాట్లాడుతూ రెడ్డిల ఐక్యత కోసం, సంక్షేమ%శీ%కై అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. పేరుకే రెడ్డిలు అయినప్పటికీ ఎంతో మంది రెడ్డిలు కూడు,గుడ్డ లేక నిరుపేదలుగా జీవనం కొనసాగిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా రెడ్డిల జీవితాలు మారడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల సంతోష్ రెడ్డి రాష్ట్ర యూత్ అధ్యక్షుడు సుమన్ రెడ్డి జిల్లా యూత్ అధ్యక్షుడు కొండి రాజిరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నొప్పులకు ఆధునిక పద్ధతులతో చికిత్సలు : డా. నాగలక్ష్మి

- దీర్ఘకాలిక, తీవ్రమైన నొప్పులపై రెండు రోజుల పాటు కిమ్స్‌లో వర్క్ షాప్,
- మూడో రోజు ఉస్మానియా మెడికల్ కాలేజ్ లో..
- కెడవర్ పైన శిక్షణ



హైదరాబాద్, మేజర్ న్యూస్: మారుతున్న చికిత్స విధానాలతో వైద్యరంగంలో ఎన్నో మార్పులు వస్తున్నాయి. దీర్ఘకాలిక, తీవ్రమైన నొప్పికి చికిత్స చేయడంలో వస్తున్న ఆధునిక పద్ధతులపై మత్తు మందు వైద్య నిపుణులు, పెయిన్ ఫిజిషియన్ల కోసం కిమ్స్ ఆస్పత్రిలోని డిపార్ట్మెంట్ ఆఫ్ పెయిన్ మెడిసిన్ అండ్ ఎనస్థీషియాలజీ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు వరాప్ నిర్వహించారు. నొప్పి నివారణకు అందుబాటులో ఉన్న చికిత్స విధానాలపై వైద్య నిపుణులను అప్డేట్ చేయడం, రోగులవారీగా ఎవరికి అవసరమైన నొప్పి నివారణ పద్ధతులు వారికే అందజేసేలా శిక్షణ ఇవ్వడం ఈ వరాప్ లక్ష్యం. ఈ సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ ఎనస్థీషియాలజీ హెచ్ఓడీ డాక్టర్ నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, పెరిఆపరేటివ్ సెటప్, దీర్ఘకాలిక నొప్పినివారణ క్లినిక్లలో..నొప్పిన సమర్థంగా తొలగించడానికి అల్ట్రాసౌండ్, ఫ్లూరోస్కోపీల విస్తృఎత వాడకంపై మేం ప్రధానంగా దృాఎష్టిపెట్టాం అన్నారు. అవగాహన పెంపొందించ డానికి,విజ్ఞానం చేరవేయాడానికి మేం ఒక ప్లాట్ ఫాం సృా ఎష్టించడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించు కున్నాం అని తెలిపారు. అనుభవజ్ఞులైన మా ఫ్యాకల్టీ నుంచి రియల్-టైం ఇమేజింగ్ పద్ధతుల గురించి నేర్చుకోడానికి హాజరైనవారికి ఒక అవకాశం లభించిందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సిఎండి డాక్టర్. భాస్కర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రాష్ట్రంలో, రాష్ట్రం వెలుపల ఉన్న అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీతో ఈ వరా వ్ను ఎనస్థీషియాలజీ విభాగాధిపతి డాక్టర్ నరేష్ కుమార్ రెడ్డి, నేతృాఎత్వంలో కన్సల్టెంట్ పెయిన్ ఫిజిషియన్ డాక్టర్ నాగలక్ష్మి పట్నాల, ఉస్మానియా మెడికల్ కాలేజ్ అనస్థీషియాలజీ విభాగం నుండి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. శ్రీదేవి నిర్వహి ంచారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ,విజ్ఞానాన్ని పంచుకోవడం, శిక్షణ అందించడానికి ఒక వేదికను ఏర్పాటు చేయడానికి కిమ్స్ ఆస్పత్రి సిద్ధంగా ఉంది అన్నారు . రోజువారీ చికిత్సలు చేయడంతో పాటు..శిక్షణ అవకాశాలు కల్పించడానికీ మేం ఎప్పుడూ కట్టుబడి ఉన్నాం. తీవ్రమైన, దీర్ఘకాలిక నొప్పి నివారణ చికిత్స వల్ల నొప్పి తగ్గుతుంది, ఫలితం గా పనితీరు మెరుగుపడి, జీవన నాణ్యత పెరుగుతుంది. సాధారణ చికిత్స విఫలమైనప్పు డు, శస్త్రచికిత్స చేయించుకోవడం కుదరనప్పుడు అవి ఉపయోగపడతాయి. ఫ్లూరోస్కోపీ, అల్ట్రాసౌండ్ తో రియల్ టైమ్ ఇమేజింగ్ చికిత్స లో భద్రత, సమర్థతను పెంచుతుందని వివరించారు. రెండు రోజుల పాటు కిమ్స్ ఆస్పత్రి లో వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని, మూడో రోజు ఉస్మానియా మెడికల్ కాలేజ్ లో కెడవర్ మీద శిక్షణ చేస్తారని వెల్లడించారు. ఈ వర్క్ షాప్ అనస్థీషియాలజిస్టులు, పెయిన్ ఫిజిషియన్ల విద్యా అవసరాలను తీర్చడానికి ఉపయోగపడుతుంది. నరాలను గుర్తించడంలో రియల్ టైమ్ ఇమేజింగ్ ను అల్ట్రాసౌండ్ అందిస్తుంది. తీవ్రమైన గాయాలైనప్పుడు నొప్పిని వారణ పద్ధతులు అందించడానికి, పెరిఆపరేటివ్ ఎనల్జీసియాకు ఇది ఉపయోగపడుతుంది. హైరిస్క్ ఉన్న పేషెంట్లలో జనరల్ ఎనస్థీషియాకు ఇది మంచి ప్రత్యామ్నాయం. వెన్నునొప్పి, న్యూరోపతిక్ నొప్పి, కేన్సర్ నొప్పి లాంటి దీర్ఘకాల సమస్యలు సంప్రదాయ వైద్యంతో తగ్గవు. వాటిని పెర్క్యుటేనియస్ చికిత్సలతో సమర్థవంతంగా నయం చేయొచ్చు. ఫ్లూరోస్కోపీ, అల్ట్రాసౌండ్ ఉపయోగించడం వల్ల భద్రత పెరుగుతుంది. ఈ వర్క్ షాప్ తీవ్రమైన, దీర్ఘకాలిక నొప్పి చికిత్సలతో గురించి కెడావర్,వాలంటీర్ల రియల్-టైం ఇమేజింగ్ ద్వారా అవసరమైన సెషన్లతో తగిన అనుభవాన్ని అందిస్తుందని ఆమె అన్నారు.

## ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్ కు చెందిన నాంచారమ్మ, కొండాపూర్ డివిజన్ సిద్దిక్ నగర్ కి చెందిన మణి లకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1,20,000/- ఒక లక్ష ఇరవై వేల రూపాయలు ఆర్థిక సాయం మంజూరైంది. ఈ సందర్భంగా శుక్రవారం వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ఆయన నివాసంలో లబ్దిదారులకు ఒక్కరికి రూ. 60 వేల రూపాయల చెక్కులను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు ఆసరాగా నిలిచి ప్రాణాలను కాపాడుతోందని అన్నారు.ముఖ్య మంత్రి సహాయ నిధితో నేడు నిరుపేదలు కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ప్రాణాలు కాపాడుకుంటున్నారని తెలిపారు. నిరుపేదల ఆరోగ్యం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బ్రిక్ శ్రీనివాస్,సజీవ రెడ్డి,పోతుల రాజేందర్ , గ్రా ఇబ్రహీం ,సాంబయ్య,ప్రభాకర్, శ్రీధర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి,మనోజ్, వెంకటేశ్వర రెడ్డి, దేవా ,హరిప్రకాష్ ,వెంకట రాంబాబు, బాలరాజు, వెంకటేశ్వరరావు, సంఘం మహేష్,యాదగిరి మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోనే కేపిహెచ్బి డివిజన్ అభివృద్ధి చేశాం : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోనే కేపిహెచ్బి డివిజన్ ను ఎంతో అభివృద్ధి చేశామని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కెపిహెచ్బి కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్ 7వ ఫేస్ లోని దోబీ ఘాట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కెపిహెచ్బి డివిజన్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని తెలిపారు. అదేవిధంగా అన్ని ప్రాంతాల్లోని దోబిగాట్లను అభివృద్ధి చేశామన్నారు. పార్కులు, ఫ్లై ఓవర్లు, ఇండోర్ స్టేడియంలు వంటి మౌలిక సదుపాయాలు ప్రజలకు అందించామని అన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న పనులు కూడా పూర్తి చేయడానికి తామెంతో కృషి చేస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, డిఈ. శ్రీదేవి, ఏఈ .సాయి ప్రసాద్, ధోబి ఘాట్ నిర్వాహకులు, నాయకులు, కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.



## మూసీ నది పునర్జీవం కోసం సౌత్ కొరియా సియోల్ వెళ్లొచ్చిన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డికి ఘన స్వాగతం



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక బృాఎందం మూసీ నది పునరుజ్జీవం ప్రాజెక్టును వేగవంతం చేయడంలో భాగంగా, సౌత్ కొరియా సియోల్ నగరంలోని నదుల నిర్వహణ విధానాలను అధ్యయనం చేసి తెలంగాణకు తిరిగి వచ్చిన జీహెచ్ఎంసీ గౌరవ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి , రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికిన మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఏ. సన్నీ కుమార్, ఎస్. శ్రీనివాస్ రెడ్డి, దీపక్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న రోగికి 'మైనంపల్లి' అండ

### పేదలకు సీఎంఆర్ఎఫ్ ఓ వరం : పోతుల వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడే పేదలకు సీఎంఆర్ఎఫ్ ఓ వరమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ కోరారు. మౌలాలి షఫీనగర్ కు చెందిన మహ్మద్ ఇనాయత్ అలీ కుమార్తె హుస్నా బేగం గత కొద్ది కాలంగా క్రానియోటమీ అనే మెదడుకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నారు. ఆమె అనారోగ్య సమస్యను స్థానిక కాంగ్రెస్ నాయ కులు, మైనంపల్లి హన్మంతరావు దృాఎష్టికి తీసుకు వెళ్ళగా,ఆయన వెంటనే స్పందించా రు. బాధితురాలు చేత సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించి, రిఫర్ చేశారు. దీనిని పరిశీలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ ద్వారా బాధితురాలి వైద్య చికిత్స నిమిత్తం రూ 2,50,000లు మంజూరు చేశారు. శుక్రవారం మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, నాయకురాళ్ళు శోభారాణి, షేక్ జాన్ బీ, మల్లేష్, హరీష్, సురేష్ తదితరులు బాధితురాలు ఇంటికి వెళ్లి ఆమెను పరామ ర్శించారు. సంబంధిత సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓసీ పత్రాలను ఆమెకు అందచేశారు. మానవత్వం తో వెంటనే స్పందించి తన వైద్య చికిత్స కోసం రెండున్నర లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందచేసిన సీఎం రేవంత్ రెడ్డికి, సహకరించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు బాధితురాలైన కుహుస్నా బేగం కృా ఎతజ్ఞతలు తెలిపారు

## సైరన్ వాహనాల కోసం ప్రత్యేక డ్రైవ్ తనిఖీ

### - మహంకాళి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఉపశంకర్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; మహంకాళి ట్రాఫిక్ ఎస్హెచ్ఓ ఉపశంకర్ ఆధ్వర్యంలో ఆయన బృాఎందం సైరన్తో వాహనాలకు స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి ఆయా వాహనాల్లోని సైరన్ పరికరాలను తొలగించి సుమారు 6 వాహనాలపై కేసులు నమోదు చేశారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం...

- రక్తదాతలను ప్రశంసించిన ప్రొ వీసీ డీ.ఎస్.రావు - ప్రశంసా పత్రాలను అందజేసిన రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ







హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి విద్యార్థి చేసే రక్తదానం ఆపదలో ఉన్న మరో వ్యక్తి లేదా వ్యక్తులకు ఉపయోగపడుతుందని గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), చరైవేతి విద్యార్థి విభాగాలు శుక్రవారం సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ ట్రస్టు సౌజన్యంతో, 'రక్తదానం చేయండి, జీవితాన్ని దానం చేయండి' ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమం,రక్తదానం ద్వారా ప్రాణాలను రక్షించే ప్రభావం గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ శిబిరానికి విద్యార్థులు, అధ్యాపకులు,సిబ్బంది నుంచి విశేషమైన స్పందన కనిపించింది. ఈ శిబిరాన్ని నిర్వహించడంలో విద్యార్థుల అంకితభావాన్ని ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రశంసించారు. ఇలాంటి మానవతా ప్రయత్నాలలో నిరంతరం పాల్గొనాలని ఆయన ప్రోత్సహించారు. రక్తదానం విలువను నొక్కి చెబుతూ, ఇందులో స్వచ్ఛందంగా పాల్గొన్న వారందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ మాట్లాడుతూ, రక్తదానం విశిష్టత, తద్వారా దాత, గ్రహీతలు ఇద్దరికీ ఒనగూరే ప్రయోజనాల గురించి వివరించారు. దాతలకు ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు, విద్యార్థి నాయకులతో కలిసి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ శిబిరంలో 300 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించినట్టు ఎన్టీఆర్ ట్రస్టు వైద్యులు డాక్టర్ రాజేష్, డాక్టర్ శైలజ, అడ్మినిస్ట్రేషన్ హెడ్ మాధవి తెలియజేశారు. రక్తదానాన్ని 'జీవిత బహుమతి'గా వారు అభివర్ణిస్తూ, ప్రతి దానం వివిధ వైద్య పరిస్థితులకు చికిత్స చేయడానికి ఎర్ర రక్తకణాలు, ప్లేట్-లెట్లు, ప్లాస్మాను అందించడం ద్వారా చాలామంది జీవితాలను కాపాడవచ్చని చెప్పారు.

# మా భూమిలో ప్రహరీ గోడ కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి : మాజిద్ షరీఫ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి తిరుమల్ నగర్ సమీపంలోని వివిధ సర్వే నెంబర్ లలో విస్తరించి ఉన్న మా భూమిలోకి అక్రమంగా చొరబడి దాని చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడను కూల్చి వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అత్తాపూర్‌కు చెందిన హాజీబేగం కుటుంబీకుడు మాజిద్ షరీఫ్ కోరారు. ఈ విషయమై మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆయన శుక్రవారం మౌలాలి ఆర్టీసీ కాలనీలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మల్కాజిగిరి మండల పరిధిలోని మౌలాలి తిరుమలనగర్ సమీపంలోని 398, 399, 409, 410 సర్వే నెంబర్ లలో 19 ఎకరాలు భూమిని కొందరు ఆక్రమించుకున్నా రని వాపోయారు. మాకు వారసత్వంగా వచ్చిన వందలాది ఎకరాల భూమిలోని పిల్లి నర్సింగ్ రావు నగర్ లో సైతం పేదలకు ఇళ్ళు స్థలాలు కావాలంటే నాలుగు ఎకరాల భూమిని ఉచితంగా తామే ఇచ్చామన్నారు. అయితే మల్కాజిగిరిలో మా భూముల విషయాన్ని పెద్ద అంశంగా చిత్రీకరిస్తూ తమపైనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.మా భూములను కాపాడు కోవటం అది మా బాధ్యత అని ఎట్టి పరిస్థితిల్లోనూ భూ కబ్జా దారులను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. తమపై చేస్తున్న తప్పుడు ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు.అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.మా భూములు ఆక్రమించుకున్న వారిపై, గోడ కూల్చి వేసిన వారిపై ఇటీవలే తాము మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. భూముల వివాదం ఏది ఉన్నా కోర్టు ద్వారానే తేల్చుకోవాలని మాజిద్ షరీఫ్ సూచించారు

# విద్యారంగంలో సమూల మార్పులకు మార్గనిర్దేశర్శకాలు : టీపీసీసీ లేబర్ సెల్ సప్పిడి భాస్కర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కందాడి జ్యోత్స్నా శివారెడ్డికి టీపీసీసీ లేబర్ సెల్ తరపున సప్పిడి భాస్కర్ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమ%శీ% కోసం విద్యారంగాభివృద్ధి, నాణ్యమైన విద్యా వ్యవస్థ రూపొందించేందుకు, అంతర్జాతీయంగా విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు, సవాళ్లను పరిగణలోకి తీసుకుని పాఠ్యాంశాల అభివృద్ధి, పరీక్ష సంస్కరణలు, ప్రీప్రైమరీ విద్య, ఉన్నత విద్య, సాంకేతిక విద్య నుండి విశ్వ విద్యాలయాల వరకు విద్యా వ్యవస్థకు సంబందించిన అన్ని రంగాలకు పునాది నైపుణ్యాలు, విధానాలు, విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి పునర్నిర్మాణానికి మార్గ దర్శకాలను నిర్దేశిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పాఠశాలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యా సంస్థలను తనిఖీ చేయడం రిజర్వేషన్లు, అడ్మిషన్స్, ఫీజులు, ఉన్నత విద్య ప్రవేశాలు, ర్యాగి%శీ%గ్ మరియు వేది%శీ%పుల పిర్యాదులపై పరిష్కారం, క్రమశిక్షణ చర్యలు, తెలుగు బాషా, సంస్కృతిని ప్రోత్సహించడం వంటివి, విద్యా కమిషన్, ప్రభుత్వం తరపున తెలంగాణలో విద్యార్థులందరికీ న్యాయం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షులు కందాడి సుదర్శన్ రెడ్డి, ఎ. శ్రీధర్ గౌడ్, మహేష్, తదితరులు ఉన్నారు.

# ఐఈఈఈ ఇండస్ట్రీ కాన్‌క్లేవ్ - పరిశోధన నుండి పారిశ్రామిక మార్గం వరకు




హైదరాబాద్, మేజర్ న్యూస్: డాక్టర్ వి. ఎస్. కె. మూర్తి బలిజేపల్లి ఆధ్వర్యంలో ఐఈఈఈ ఇండస్ట్రీ రిలేషన్స్ కమిటీ నిర్వహించిన ఐఈఈఈ ఇండస్ట్రీ కాన్‌క్లేవ్ - పరిశోధన నుండి పారిశ్రామిక మార్గం వరకు శుక్రవారం హోటల్ టూరిజం ప్లాజా, బేగంపేట, హైదరాబాద్‌లో విజయవంతంగా ముగిసింది. ఐఈఈఈ హైదరాబాదు విభాగం, ఐఈఈఈ ఆర్10 ఏసీఈఐ డబల్యు ఐఈ ఎజి సహకారంతో జరిగిన ఈ కార్యక్రమం, విద్యా రంగం, పరిశ్రమ, ప్రభుత్వ రంగాల నుండి ప్రముఖులను ఒకే వేదికపై కలిపింది, విద్యా పరిశోధనలను పారిశ్రామిక అనువర్తనాలలోకి మార్చడం అనే లక్ష్యంతో వీరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జె. శ్రవణ్ కుమార్, ఐఏఎస్, సంయుక్త కార్యదర్శి, భారత ప్రభుత్వం (2014 బ్యాచ్) హాజరై, పరిశోధన, పారిశ్రామిక సంబంధాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంలో ప్రభుత్వ సమర్థవంతమైన పాత్రపై చర్చించారు. "స్టార్టప్ ఇండియా", "నిధి" వంటి ప్రభుత్వ పథకాలు పరిశోధనలను సమాజానికి ఉపయోగపడే విధంగా అందించడంలో ఎంతగానో దోహదం చేస్తున్నాయని వివరించారు.ఐఈఈఈ హైదరాబాదు విభాగం చైర్ వై. విజయలత ప్రత్యేక అభినందనలు అందిస్తూ కార్యక్రమంలో పరిశోధనలను ఆచరణలోకి తీసుకురావడం, పారిశ్రామిక రంగంలో సాంకేతికతను అందించడానికి పరిశోధకులు, పారిశ్రామికవేత్తల మధ్య ఉన్న గ్యాప్ తగ్గించే అంశాలు చర్చించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత వ్యక్తులు, పరిశోధకులు ముఖ్యంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఇండస్ట్రీ రిలేషన్స్ చైర్ డాక్టర్ వి. ఎస్. కె. మూర్తి బలిజేపల్లి ముఖ్య వక్తగా పాల్గొని పరిశోధనలను సమాజంలో ప్రాముఖ్యత పొందే విధంగా మార్చడం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే, సిలికాన్ ల్యాబ్స్ నుండి సీనియర్ డైరెక్టర్ ఎన్. వెంకటేష్ " సాంకేతికత ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు %-% తి. జగత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ టీఎస్ ట్రాన్స్‌కో మాజీ డైరెక్టర్, చైర్ సెలియా షహ్నాజ్ %-% పరిశోధన, పారిశ్రామిక రంగాల మధ్య ఉన్న అంతరాలను తగ్గించడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాలపై చర్చించారు.

# అతి వేగం అంతిమ ప్రయాణం అవుతుంది : బేగంపేట టిటిఐ ఎసిపి ఎన్. వెంకటేశ్వర్లు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఎ.సి.పి ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. హైదరాబాద్ కమీషనర్ సి.వి. ఆనంద్ మరియు ట్రాఫిక్ అడిషనల్ సి.పి. విశ్వ ప్రసాద్ గారి ఆదేశాల మేరకు శుక్రవారం అబిడ్స్ లోని అరోరా పి. జి. కాలేజీ విద్యార్థులు 400 మందికి రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఏ సి పి మాట్లాడుతూ.. ఇన్స్టాగ్రామ్ రీల్స్ కోసం యువత స్పోర్ట్స్ బైక్పై విన్యాసాలు చేయడం చాలా ప్రమాదకరం అన్నారు. ఎంతో మంది యువత బైక్ విన్యాసాలతో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని చెప్పారు. ఎవరైనా వాహనాన్ని పబ్లిక్ మార్గంలో రాష్ లేదా నిర్లక్ష్యంగా డ్రైవ్ చేసి మానవ ప్రాణానికి హాని కలిగించడం, లేదా గాయం కలిగిస్తే సెక్షన్ 281 బిఎన్ఎస్ తో పాటు 177 (నేరాల శిక్షకు సాధారణ నిబంధన) ఎంవి చట్టం కింద కూడా కేసు నమోదు చేస్తారనీ తెలిపారు. దీనికి ఆరు నెలల జైలు మరియు 1000 జరిమానా లేదా రెండు ఉంటాయి అని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పని సరిగ లైసెన్స్ తీసుకోవాలి అని చెప్పారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం మరియు రోడ్డు మీద ఆదమరచి డ్రైవింగ్ చేస్తే ప్రాణాలకు ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. ఈ సందర్భంగా బేగంపేట టిటిఐ ఇన్స్ట్రక్టర్ వి .రాంచందర్ మాట్లాడుతూ .. ఈ సంవత్సరం 1700 మంది డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి టి.టి.ఐ బేగంపేట నందు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రదోష చంద్ర పట్నాయక్ , ఎచ్.ఓ.డి. లు జి. దీపికా, విజయశ్రీ వారి సిబ్బంది, కృష్ణ , అబ్దుల్ మాజిద్ హెచ్. జి. అధికారి టిటిఐ బేగంపేట మరియు హీరో మోటోకార్ప్ ప్రైవేట్ లిమిటెడ్ సూపర్వైజర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీ బాధితులకు అండగా బీజేపీ..

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః మూసీ బాధితులకు అండగా బీజేపీ ఉంటుందని బీజేపీ నేతలు భరోసా ఇచ్చారు. మూసీ బాధితులకు అండగా ఇందిరాపార్కు వద్ద బీజేపీ మహా ధర్నా నిర్వహించింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పదినెలలు పూర్తి కావొస్తుందని, ఒక్క ఇంటికైనా భూమి పూజ జరగలేద ని బీజేపీ కేంద్రమంత్రి , బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జీ.కిషన్‌రెడ్డి ఆరోపించారు. పేదలకు ఇళ్ళు కట్టించకుండా, తమ రక్తాన్ని చెమటగా మార్చి నిర్మించుకున్న పేదల ఇళ్ళను కాంగ్రెస్‌ప్రభుత్వం కూలుస్తుందని ఆరోపించారు. ఏదలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చే సారు. మూసీ సుందరీకరణ పునరుజ్జీవం పేరుతో మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదల ఇండ్లను కూల్చుతూ చేస్తున్న విధ్వంసకాండను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ ఎమ్మెల్యేలు,ఎంపీలు ముఖ్యనాయకులు ఈ ధర్నా లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మూసీ బాధితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.బీజేపీ నేతలు- నగేశ్, మహేశ్వర్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డిలు పాల్గొన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వమే రాష్ట్రాన్ని ఎక్కువ కాలం పాలించిందని, మూసీ కలుషితం కావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. 12 పరిశ్రమలకు సంబంధించిన మురికినీరు మూసీలో కలుస్తుందని అన్నారు.విదేశాల్లో పర్యటిస్తున్న మంత్రులు మూసి నదిపారుతున్న బస్తీల్లో పర్యటించి ప్రజల బాధలను తెలుసుకోవాలని కోరారు.మూసీ ప్రక్షాళన పేరుతో చేయబోయే అప్పులు తరువాత కట్టాల్సింది ప్రజలే నని, గతంలో కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ అప్పులు చేసిందని బండి సంజయ్ ఆరోపించారు. సోనియా గాంధి అల్లుడు కోసమే ఈ మూసీ ప్రక్షాళన ముందుకు తెచ్చారని ఆరోపించాడు బండిసంజయ్.ప్రజలకు అండగా బీజేపీ నిలుస్తుందని బండిసంజయ్ భరోసా ఇచ్చారు.బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ మూసీ ప్రజలకు ధైర్యాన్ని ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కూల్చివేతలపై మండిపడ్డారు. హైడ్రా తోకముడిచిందని, మూసీ ప్రాంత ప్రజల ఇళ్ళుకూల్చివేతలు ఆగిపోతాయని బీజేపీ ప్రజలకు అండగా ఉంటుంని భరోసా ఇచ్చారు.

# నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం ● గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి : జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**




మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్... అసాంఘిక కార్యకలాపాలకు నివారించడానికి నేర రైతు సమాజాన్ని నిర్మూలించడానికి సిసి కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం నర్సాపూర్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ సిబ్బందితో క్రైమ్ మీటింగ్ నిర్వహించారు నర్సాపూర్ సర్కిల్ కార్యాలయంలో నర్సాపూర్ సర్కిల్ పరిధి నర్సాపూర్, కౌడిపల్లి, చిలిపిచెడ్ పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ లతో క్రైమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ మాట్లాడుతూ. జిల్లాలోని అన్ని గ్రామాలు మరియు పట్టణ ప్రజలు ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి తమ గ్రామాలలో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా నేరాలు అదుపు చేయవచ్చని దొంగతనాలను నివారించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఒకవేళ దొంగతనం జరిగినా సీసీ కెమెరాలు ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడం జరుగుతుందని అన్నారు. ఇది వరకు సీసీ కెమెరాల ద్వారా ఎన్నో నేరాలు అరికట్టడం జరిగిందని సీసీ కెమెరాలు ద్వారా ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని ఏదైనా సంఘటన జరిగిన వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపినారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని అందువల్ల సీసీ కెమెరాలు ప్రాధాన్యాన్ని గుర్తించాలని కోరారు. అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలోని గ్రామాల్లో, ప్రధాన కూడలిలో, వ్యాపార సముదాయాలలో, ప్రధాన రహదారులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఈ విషయంలో దాతలు ముందుకు రావాలి.

# గ్రామాలలో స్వచ్ఛమైన నీటిని అందిస్తే గుర్తింపు

**- జోగిపేటలో మిషన్ భగీరథ మంచినీటి సహాయకులకు శిక్షణ**
**జిల్లా మిషన్ భగీరథ (ఇన్ ఫ్రా) ఈఈ షేక్ ఫాషా**



అందోల్ మేజర్ న్యూస్ : గ్రామాలలో ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సహాయకులు స్వచ్ఛమైన నీరు అందించినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, సహాయకులకు గుర్తింపు కూడా వస్తుందని సంగారెడ్డి జిల్లా మిషన్ భగీరథ (ఇన్ ఫ్రా) ఈఈ షేక్ ఫాషా అన్నారు. జోగిపేట సబ్ డివిజన్ పరిధిలోని మిషన్ భగీరథ గ్రామాల మంచినీటి సహాయకులకు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాలలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందన్నారు. నీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలన్నారు. మంచినీటి ట్యాంకుల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. నాలుగు రోజులపాటు వివిధ పనులపై శిక్షణ ఉంటుందని, ప్రతి ఒక్కరూ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటిపారుదల శాఖ జోగిపేట సబ్ డివిజన్ డిప్యూటీ ఈఈ ఎం శేషగిరిరావు, జోగిపేట ఏఈ లక్ష్మీపార్వతి, ఏఈ లక్ష్మీ ప్రసాద్, గ్రామ మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**- రక్తదాతలను ప్రశంసించిన ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు - ప్రశంసా పత్రాలను అందజేసిన రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ**



పటాన్ చెరు మేజన్ న్యూస్...రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి విద్యార్థి చేసే రక్తదానం ఆపదలో ఉన్న మరో వ్యక్తి లేదా వ్యక్తులకు ఉపయోగపడుతుందని గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), చరైవేతి విద్యార్థి విభాగాలు శుక్రవారం సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ ట్రస్టు సౌజన్యంతో, 'రక్తదానం చేయండి, జీవితాన్ని దానం చేయండి' ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమం, రక్తదానం ద్వారా ప్రాణాలను రక్షించే ప్రభావం గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ శిబిరానికి విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది నుంచి విశేషమైన స్పందన కనిపించింది. ఈ శిబిరాన్ని నిర్వహించడంలో విద్యార్థుల అంకితభావాన్ని ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రశంసించారు. ఇలాంటి మానవతా ప్రయత్నాలలో నిరంతరం పాల్గొనాలని ఆయన ప్రోత్సహించారు. రక్తదానం విలువను నొక్కి చెబుతూ, ఇందులో స్వచ్ఛందంగా పాల్గొన్న వారందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ మాట్లాడుతూ, రక్తదానం విశిష్టత, తద్వారా దాత, గ్రహీతలు ఇద్దరికీ ఒనగూరే ప్రయోజనాల గురించి వివరించారు. దాతలకు ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు, విద్యార్థి నాయకులతో కలిసి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ శిబిరంలో 300 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించినట్టు ఎన్టీఆర్ ట్రస్టు వైద్యులు డాక్టర్ రాజేష్, డాక్టర్ శైలజ, అడ్మినిస్ట్రేషన్ హెడ్ మాధవి తెలియజేశారు. రక్తదానాన్ని 'జీవిత బహుమతి'గా వారు అభివర్ణిస్తూ, ప్రతి దానం వివిధ వైద్య పరిస్థితులకు చికిత్స చేయడానికి ఎర్ర రక్తకణాలు, ప్లేట్-లెట్లు, ప్లాస్మాను అందించడం ద్వారా చాలామంది జీవితాలను కాపాడవచ్చని చెప్పారు.

# విధి నిర్వహణలో చురుకైన ప్రతిభ



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామానికి చెందిన జూలకంటి సంగమేశ్వర్ ఆర్టీసీ మెదక్ డిపో లో విధులు నిర్వహిస్తున్నారు శుక్రవారం రోజు మెదక్ డిపో డిఎం చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా రివార్డు అందుకున్నారు దీనికి గాను జూలకంటిసంగమేశ్వర్ సంతోషం వ్యక్తం చేశారు డిపోలో అన్ని పనుల్లో . తోపాటు డ్యూటీలో చురుగ్గా పాల్గొంటూ అందరితో కలిసిమెలిసి ఉంటాడు. ఆనాటితెలంగాణ ఆర్టీసీ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు ఏడుపాయల ఆర్టీసీ జాతర డ్యూటీలో ముందుండి అందరితో ప్రశంసలు పొందుతారు డిపోలో ఏదైనా సన్మాన సభ ఉందంటే ముందుగా సంగమేశ్వర్ ఉండాల్సిందే డ్యూటీలో భాగంగా శుక్రవారం ఉత్తమ ఉద్యోగ రివార్డు అందుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు

# పభుత్వము బలవంతపు భూసేకరణ ను వెంటనే ఆపివేయాలి

**- సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరరావు - తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా, వినతి పత్రం అందజేత**



పటాన్ చెరు మేజర్ న్యూస్....పెద్ద కంజర్ల గ్రామంలో రైతుల నుండి రాష్ట్ర ప్రభుత్వం సేకరిస్తున్న బలవంతపు భూసేకరణను వెంటనే నిలిపివేయాలని సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల నుండి సేకరిస్తున్న బలవంతపు భూసేకరణను వెంటనే ఆపివేయాలంటూ శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులు పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం తహసిల్దార్ రంగారావు కు వినతిపత్రం అందజేశారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ పెద్దకంజర్ల గ్రామంలోని సర్వే నెంబర్లు 120, 121, 125 లలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ రైతుల నుండి దాదాపు 20 ఎకరాలను గత రాష్ట్ర ప్రభుత్వం టౌన్ షిప్ అభివృద్ధి పేరుతో భూసేకరణకు పూనుకున్నదని, ఒక ఎకరాకు 15 లక్షల 75 వేల రూపాయలను ప్రకటించింధన్నారు. దాదాపు 100 మంది రైతులకు నష్టపరిహారం అందలేదని గ్రామంలో గ్రామ సభ నిర్వహించకుండా రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం బలవంతపు భూసేకరణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రస్తుతం హెచ్ఎండిఏ అధికారులు వచ్చి రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా బలవంతపు భూసేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదని ఆరోపించారు. హెచ్ఎండిఏ చర్యల వల్లా గ్రామ రైతులు తమ విలువైన భూములను కోల్పోయే ప్రమాదం ఉందని చెప్పారు. గ్రామ రైతులకు నష్టపరిహారం ఇచ్చేంతవరకు ఎలాంటి భూసేకరణ కార్యక్రమాన్ని చేపట్టవద్దని నాగేశ్వరావు డిమాండ్ చేశారు.గతంలో ఈ సమస్య పరిష్కారం కోసం తహసిల్దార్ జిల్లా కలెక్టర్, మంత్రికి విన్నవించడం జరిగిందని అన్నారు. సంవత్సరం గడుస్తున్న నేటికీ రైతులకు ఎందుకు నష్టపరిహారం చెల్లించడం లేదని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. వందమంది రైతుల్లో పొజిషన్లో ఉండి పట్టా సర్టిఫికెట్లు కలిగి ఉన్నారని పొజిషన్లో ఉండి పట్టాదారు పాసుపుస్తకాలు కలిగి ఉన్నారని ఇలాంటి నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎందుకు నష్టపరిహారం చెల్లించడం లేదో ప్రభుత్వం చెప్పాలన్నారు.గ్రామ రైతులకు 2013 చట్టం ప్రకారము నష్టపరిహారం చెల్లించాలని లేదా భూమికి భూమి ఇవ్వాలని ప్రతి కుటుంబానికి 300 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామ రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు జంగయ్య,ముత్యాలు, నర్సింలు,దుర్గయ్య,నగేష్ నాగభూషణం గ్రామ రైతులు పాల్గొన్నారు.

